# చేయి జారిన సినీ తార

రచన :
"జింబో"

ఆ రోజు ట్రైన్ గంట లేటు ఏమిటో! అతను యింత వరకు సరియైన టైంకు ఎక్కిన పాపాన పోలేదు. ఎప్పుడూ లేటుగా వస్తుంది కదాని, మొన్న పావుగంట లేటుగా వస్తే ట్రైన్ వెళ్ళిపోయింది.

రిస్టువాచివైపు చూశాడు. టైం తొమ్మిదవుతుంది. అంటే ఇంకా అరవై నిమిషాలు వెయిట్ చేయ్యాలన్న మాట. వేచి చూడడమంటే అతనికి పరమ చిరాకు. ఎవరికైనా అంతే! మన జీవితమంతా వేచి చూడటం తోనే గడిచిపోతుందేమో అని అనుకున్నాడతను.

ఒకసారి పరిసరాలు కలియజూశాడు. స్టేషన్లో ఒక్క అందమైన అమ్మాయికూడ కనపడటం లేదు. అందమైన అమ్మాయిలు లేకపోవడంవల్ల చంద్రుడులేని రాత్రిలాగా అనిపిస్తుంది స్టేషన్.

అలాగే కూర్చున్నాడు కొద్ది సేపు. విసిగెత్తి బుక్ స్టాల్ కి వచ్చాడు. ఒక తెలుగు వీక్లి కొన్నాడు. కొద్ది సేపు బొమ్మలు చూశాడు.

అప్పుడే ట్రైన్ వచ్చింది. అతను తన బ్యాగు తీసికొని ఎక్కువ జనంలేని కంపార్టుమెంట్ లోకి ఎక్కాడు. అందమైన అమ్మాయి కూర్చున్న సీటు కెదురుగా కూర్చున్నాడు. ఆమె చాల అందంగా వుంది. ఒక్కమాటలో చెప్పాలంటే సినీతారలా అనిపిస్తుందతనికి.

వారపత్రిక చూద్దామనుకున్నాడు. కాని—

ఆమెనే చూడాలనిపిస్తుంది అతని మనస్సుకు. మరియు ఆమెతో పరిచయం చేసుకోవాలనిపించింది. ఆమె చేతిలో సినిమా పత్రిక వుంది.

"ఆ పత్రిక ఇస్తారా! చూసిస్తాను. ఇఫ్ యూ డోంట్ మైండ్" అన్నాడతను ఆమెతో.

ఆమె తన చేతిలోని పత్రిక అతనికిచ్చింది. "మీకు సినిమా పత్రికంటే చాల ఇష్టమనుకొంటాను"

"ఏదో కాలక్షేపానికి అంతే!" ముక్తసరిగా ఆమె జవాబు.

ఇప్పుడు పరిచయమైన ఇతను ఇంత చొరవగా మాట్లాడుతున్నాడేమిట అనుకుంది.

"హైదరాబాద్ కేనా" ప్రశ్నించాడతను.

"ఔను"

"ఒంటరిగా వెళ్తున్నారా?"

"ఔను" అంది కొద్దిగా తత్తరపాటుతో.

కొద్ది సేపు నిశ్శబ్దం.

అతని మనస్సులోని ఆలోచనలు ట్రైన్ వేగాన్ని మించిన ప్లేన్ వేగంతో సాగుతున్నాయి. ఆమె తత్తరపాటుచూస్తే యింట్లోంచి పారిపోయి వస్తునట్లుగా వుంది.

ఆమె అప్పుడే కొంగు సవరించుకొంది.

ఆమె యవ్వనాన్నంతా జుర్రుకోవాలనిపించిందతనికి.

"మీ పేరు?" ప్రశ్నించాడతను.

"సునీత"

"నాపేరుకూడ చిన్నగా మూడు అక్షరాలలో మల్లిక్"

"ఆఁ! మీకు హైద్రాబాద్ లో ఎవరైనా తెల్సిన వాళ్ళున్నారా?"

"ఎవరూలేరు. ఈరాత్రి ఎక్కడుండాలో అని ఆలోచిస్తున్నా" అంది జారిపోతున్న కొంగు సవరించుకుంటూ.

"ఔను పాపం. అంత పెద్ద మహానగరంలో మీరు ఒంటరిగా ఎక్కడుండ గలరు. ఆఁ మీకు అభ్యంతరం లేకపోతే మా ఇంటికి రండి. మీకు తోడుగా మా అమ్మకూడ వుంది" అమ్మ లేకున్నా వుందని చెప్పాడు మల్లిక్.

"సరే! చూద్దాం లెండి..."

మల్లిక్ మనస్సు ఆనందంతో నిండిపోయింది.

అప్పుడే హైద్రాబాద్ వచ్చేసింది.

సునీత ట్రైన్ దిగింది.

ఆమె వెనుకాలే మల్లిక్ దిగాడు.

అప్పుడే ఆమె దగ్గరకు ఒక యువకుడు వచ్చాడు.

"హాయ్! సునీ, నువ్వు వస్తావో రావో అనుకున్నాను. ప్రయాణం బోర్ గా జరిగిందనుకుంటాను. ఒంటరిగా వచ్చావుగా" అన్నాడు ఆ యువకుడు.

పిడుగుపడ్డట్టు, దబ్బారాయుడు పాపకంలో వలె, "నువ్వు, వస్తావో" రావో అని అంటున్నాడు,

# సుందరాయణం

రచన : శ్రీ ఐతా చంద్రయ్య

ఆఫీసులో హడావుడి అంతా ఇంతా గాదు. మానేజర్ నుండి ప్యూన్ వరకూ ముఖాలనిండా గంభీరతను పులుముకొని మరీ పని చేస్తున్నారు.

గుమాస్తాల గుసగుసలు, టైపిస్టులు టకటకలలో కలిసి పోతున్నవి. కళ్ళు, చేతులూ ఫైళ్ళమీదున్నా చెవులు, మనస్సులు మాత్రం ఎంక్వయిరీ రూము ప్రాంతంలో తచ్చాడుతున్నవి. ఒక సెక్షన్ ఫైలును ఇంకొక సెక్షనుకు చేర్చాలన్నా ఎంక్వయిరీ రూమును టచ్ చేసుకుంటూ వెళ్తున్నారు ప్యూనులనబడే మేఘదూతలు. తమకు చేతనైనంత, విన్నంత సమాచారం చేరవేస్తున్నారు గుమాస్తాలకు కాళిదాసు కవిత్వానికి తదు పైత్యాన్ని జోడించి. తింటే గారె నేతినాలి, వింటే ఎంక్వయిరీ సమాచారమే వినాలన్నంత ఉత్సాహంగా వింటున్నారు. సెక్షన్ మారుమూలనున్నా గుమాస్తా కూడా చెవుల్ని ప్యూన్లకప్పగించేశాడు.

★ ★ ★

"వాళ్ళిద్దరు దెబ్బలాడుకున్న రోజు మీరు ఆఫీసులో ఉన్నారా?" ఎంక్వయిరీ ఆఫీసర్ గారు గంభీరానికి అనుమానాన్ని జోడించి ప్రశ్నించారు సీనియర్ మోస్ట్ యు.డి.సి. సుందరంను.

ఎయిర్ కండిషన్ లో కట్టబడేసిన రూమది. నిశ్శబ్దానికి కొదవలేదు.

"ఉన్నాను సార్!" అతివినయంగా జవాబిచ్చాడు సుందరం, తమాయించుకొని కూర్చుంటూ.

చకచకా సాగిపోతున్న కలం ఎంక్వయిరీ ఆఫీసరు గారి చేతిలోని తెల్లకాయిదాల్ని నల్లగా మార్చేస్తోంది.

"ఆరోజేం జరిగింది?" కళ్ళద్దాలనుండి గుచ్చిగుచ్చి చూస్తూ అడిగాడు.

"అలవాటుప్రకారం ఆరోజుగూడా పది గంటలకే ఆఫీసుకి వచ్చాను, అటెండెన్సు రిజిస్టర్ లో సంతకం జేసేప్పుడు చూస్తే డిప్యూటి మానేజర్ గారూ, మానేజర్ గారూ ఏదో చిరుబుర్రులాడుకుంటున్నట్లనిపించిందండి, నాకెందుకా సంగతులన్నాని సెక్షనుకు వెళ్ళానండి, ముఖ్యమైన ఫైలొకటి తీసికొని మానేజర్ గారి దగ్గరికి వచ్చానండి సంతకంకొరకు"

"ఎన్ని గంటలకు..." కలానికొక సెకండు రెస్టు నిచ్చారు ఆఫీసరుగారు.

వాగ్ధాటిని ఆపి "సుమారు...పదకొండున్నర పన్నెండు మధ్యండి" అని జవాబిచ్చాడు సుందరం.

"ఆ తర్వాత..."

"అప్పటికే ఏవో మాటలంటున్నారండి మానేజర్ గారు, డెప్యూటి మానేజర్ గార్ని కోపంతో"

"ఏం మాటలంటున్నారు?"

"...నీవు చేసిందానికల్లా నేను కండ్లుమూసుకొని సంతకం పెట్టాలా? ఈ ఆఫీసుకు హోల్ ఇంచార్జిని నేను, నీవు నా సబార్డినేట్ వన్న సంగతి మరువగూడదు మిస్టర్! ఏ పనైనే, నా ఇష్టముంటే చేస్తాను లేకపోతే లేదు, నీ లిమిట్స్ దాటితే మర్యాద దక్కదు తెలుసా! అని ఇంకా ఏమేమో అన్నారండి"

"తర్వాత..."

"నీవు ఇష్టమొచ్చినట్లు చేస్తే చూస్తూ ఊరుకున్నే దద్దమ్మను గాను, నేను మీ కస్టోడియన్ నన్నమాట మరువకండి, ఎస్టాబ్లిష్ మెంటంతా నా కొప్ప చెప్పి మాటమాటికి లేబీలు పెడతారెందుకు, కొంత అడ్మిని

---

అని అనుకున్నాడు మల్లిక్.

"నాలుగు రోజులకే ఎంత చిక్కిపోయారండి" అంది ప్రేమతో.

"అన్నట్టు మరిచాను... వీరు మా శ్రీవారు శ్రీకాంత్ గారు. మెడికల్ రిప్రజంటేటివ్ గా పని చేస్తున్నారు." అని మల్లిక్కు పరిచయం చేసి—

వీరు మల్లిక్ గారు "ప్రయాణం బోరుకాకుండా చాల మాట్లాడారు" అని భర్తకు మల్లిక్ ను పరిచయం చేసింది సునీత.

మల్లిక్ అలాగే నీరు కారిపోయ్యాడు. తొందరగా తేరుకొని షేక్ హాండ్ చేశాడు.

రేపు సాయంత్రం 'టీ' పార్టీకి రండి అని ఆడ్రసిచ్చి వెళ్ళిపోయ్యారు సునీత, శ్రీకాంత్ లు.

ప్లాట్ ఫారంపై అలాగే తేలిపోయి చూస్తూవుండి పోయాడు మల్లిక్. తన చేతులోని వార పత్రికపైని [illegible] అతని చేతిగుండా జారిపోయింది.